నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY , NOVEMBER 12, 2023

JAGTIAL

పేజీలు : 12
PAGES


## కాంగ్రెస్ అంటే స్కాంలు
# బీఆర్ఎస్ అంటే స్కీంలు

12లో..

- 60 ఏండ్లు పాలించి దేశాన్ని, రాష్ట్రాన్ని నిండా ముంచిన్రు
- మళ్లీ ఒక్క చాన్స్ ఇవ్వాలని ఏ ముఖం పెట్టుకొని అడుగుతున్నరు
- ఆదమరిస్తే అంతే సంగతి.. రాష్ట్రం అంధకారమైతది
- మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- కొండాపూర్‌లో ప్రజా ఆశీర్వాద యాత్ర



ధర్మపురి : కొండాపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

# నేను ఈ గడ్డ బిడ్డను



'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో మాట్లాడుతున్న కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా

వివరాలు 11లో..

- సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్యే ఉన్నా
- ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులంతా స్థానికేతరులే
- ఒకరు ఎంపీగా గెలిచి ఐదేండ్లు ముఖం చాటేసిండు
- మరొకరు ఓడిపోయి ఐదేండ్లకు తిరిగివచ్చిండు
- వాళ్లంతా ఎన్నికల నాడు వచ్చే పగటి వేషగాళ్లు
- విమర్శించే అంశాలు దొరక్క నాపై తప్పుడు ఆరోపణలు
- నా ప్రచారానికి ప్రజల నుంచి స్పందన బాగున్నది
- లక్ష ఓట్లు సాధిస్తామన్న నమ్మకమున్నది
- బీడీ కార్మికులందరికీ పెన్షన్ అన్న సీఎం ప్రకటన కోరుట్ల ఆడబిడ్డలకు బహుమతి
- నా బిడ్డ లాంటోడని కేసీఆర్ చెప్పడం మరిచిపోలేని అనుభూతి
- 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

'నేను ఈ గడ్డ బిడ్డను. ఇక్కడే పుట్టిన. ఇక్కడే పెరిగిన. ప్రజల మధ్యలోనే ఉన్న. కష్టనష్టాల్లో తోడున్న. ఈ రోజు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులంతా స్థానికేతరులే. ఎన్నికలు వచ్చాయని పగటివేషగాళ్ల మాదిరి మీ ముందుకు వస్తున్నరు. ఎంపీగా గెలిచి.. ఏ ఒక్క రోజు ఈ ప్రాంతానికి రాకుండా, ఒక్క రూపాయి పని చేయకుండా ఐదేండ్లు ముఖం చాటేసిన వ్యక్తి ఒకరైతే, ఓడిపోయి ఐదేండ్ల తర్వాత తిరిగివచ్చింది మరొకరు. ఇప్పుడు నాపై మాట్లాడుతున్న వాళ్లు కరోనా కాలంలో ఎక్కడున్నరు? వాళ్ల ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. నేను ఎలాంటి వాడినో కోరుట్ల నియోజకవర్గంలో ఉన్న రెండులక్షల ముప్పై వేల మందికి తెలుసు. అప్పుడు సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఉన్న. ఇప్పుడు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఇంటింటికీ వెళ్తున్న. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. నేను నియోజకవర్గంలో లక్ష ఓట్లు సాధిస్తానన్న నమ్మకం కలిగింది' అని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల స్పష్టం చేశారు. శనివారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇటీవల కోరుట్ల వేదికగా పెన్షన్ రాకుండా మిగిలిపోయిన బీడీ కార్మికులందరికీ పెన్షన్ ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం ఈ ప్రాంత ఆడబిడ్డలకు ఇచ్చిన కట్నంగా భావిస్తున్నానని చెప్పారు. 'ఉద్యమ సమయంలో సంజయ్ నా ప్రాణాలు కాపాడాడని, నా బిడ్డలాంటోడు అని, దీవించాలని' సీఎం విజ్ఞప్తి చేయడం తన జీవితంలో మరిచిపోలేనిదని గుర్తు చేశారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీల తప్పుడు ప్రచారానికి మోసపోవద్దని, అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పురోగమిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు.

- జగిత్యాల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)

# ఈ జీవితం ప్రజలకే అంకితం

ధర్మారంలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



వివరాలు 12లో..

- ఆపదొస్తే ఆదుకుంటా, కన్నీళ్లు తుడుస్తా
- ఇతర పార్టీలను నమ్మితే.. ఆగమైతరు
- బీఆర్ఎస్ పాలనలోనే జగిత్యాల సమగ్రాభివృద్ధి
- ఐదేండ్లలో విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చా
- సాగుకు 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా.. 24 గంటల బీఆర్ఎస్సా.. మీరే నిర్ణయించుకోండి
- జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జగిత్యాల మండలంలో విస్తృత ప్రచారం



జగిత్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కూతురు హార్థిక

మధ్యపేజీలో..

# కాంగ్రెస్, బీజేపీలవి ఝూటా మాటలు

- నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే
- నమ్మితే మోసపోతరు
- బీఆర్ఎస్‌తోనే సంక్షేమం
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రచారం

12లో..



మేడిపల్లి : అవ్వను కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

# తండ్రుల గెలుపు కోసం తనయులు



ధర్మపురిలో ప్రచారం చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

- ప్రచారంలో హోరెత్తిస్తున్న అభ్యర్థుల కొడుకులు, కూతుళ్లు
- యువతను, ప్రజలను ఆకట్టుకునేలా క్యాంపెయిన్
- ఇంటింటికీ వెళ్లి ఆత్మీయంగా పలుకరింపులు
- అభివృద్ధిని వివరిస్తూ ఓట్ల అభ్యర్థన
- అభ్యర్థులను దీవించాలని విజ్ఞప్తి

అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రుల గెలుపు భారాన్ని తనయులు భుజాన వేసుకున్నారు. జగిత్యాలలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మాకునూరి సంజయ్ తనయ హార్థిక, ధర్మపురిలో కొప్పుల ఈశ్వర్ తనయ నందిని, చొప్పదండిలో సుంకె రవిశంకర్ తనయుడు దీక్షిత్, వేములవాడలో చల్మెడ లక్ష్మీనర్సింహా రావు కూతుర్లు నిహారిక, నివేదిత రంగంలోకి దిగారు. నిత్యం నియోజకవర్గాల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పొద్దున లేచిన దగ్గరి నుంచి రాత్రి వరకు ఊళ్లను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అభ్యర్థుల తరపున హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. కారు గుర్తుకు ఓటేసి, తమ తండ్రులను దీవించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

- జగిత్యాల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)